# 16

# సంఘమందు ప్రవేశించుట

నాణ్యమైన వస్త్రములవంటి కొన్ని వస్తువులు వెలగలవేగాని నిజంగా విలువైనవి కావు; సూర్యరశ్మి, లేక వర్షమువంటి కొన్ని వెలలేనివేగాని విలువైనవి. కొన్ని వస్తువులైతే మహా విలువగలవి, చాల వెలగలవి. క్రీస్తు సంఘము ఈ మూడవ రకంలో పడుతుంది.

సంఘము యొక్క విలువ వెలకట్టలేనిదని క్రొత్త నిబంధన నిస్సందేహంగా తెలుపుతుంది. దాని విలువ కనీసం మూడు విధాలుగా వెలుపలికి తేబడింది: సంఘము యొక్క విలువను దాని ఆరంభం లేక దైవికమైన మూలములో మనం చూస్తాం. అది పరలోకం యొక్క నిత్యసంకల్పంలో ఏర్పాటు చేయబడి నిర్ణయింపబడింది (ఎఫెసీ. 3:10, 11), మరియు అది ప్రభువు యొక్క భూనివాసకాలపు పరిచర్య అంతటిలో సిద్ధపరచబడింది (మత్తయి 4:17). అది దేవుని యొక్క ముందు ఆలోచనేగాని, తప్పుగా చేసిన తరువాత ఆలోచన కాదు సుమీ. రెండవది, దాని విలువను ప్రశస్తమైన వెలలో మనం చూస్తాం. ప్రభువు తన స్వరక్తంతో దాన్ని కొన్నట్టు పౌలు మనకు తెలిపాడు (అపొ. 20:28). ఇంతకు క్రీస్తు మరణం యొక్క అంతిమ ఉద్దేశం సంఘాన్ని ఉనికిలోనికి తెచ్చుటయే. దాన్ని కొన్న ఖరీదు దాని విలువను సూచించినట్లయితే, క్రీస్తు రక్తముచేత సంఘము కొనబడినందున, భూమి మీదనున్న సమస్తమైన వాటిలో సంఘము తప్పక బహుగా విలువైనదే. మూడవది, దాని విలువ దానిపై పెట్టబడిన ప్రాముఖ్యతయందు మనం చూస్తాం. అన్నిటికంటె ముందుగా పరలోకరాజ్యాన్ని వెదకవలసిందిగా క్రీస్తు మనలను కోరాడు. ఆయన యిలా అన్నాడు, “మరియు పరలోక రాజ్యము, మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగినదంతయు అమ్మి దానిని కొనును” (మత్తయి 13:45, 46). ప్రశస్తమైన ముత్యముతో ఆయన సంఘాన్ని పోల్చడం మాత్రమేగాక, అన్నిటిలో అది అమూల్యమైనదైయున్నట్టు ఆయన పోల్చాడు!

సంఘానికి ఉన్న అత్యధికమైన విలువనుబట్టి, క్రొత్త నిబంధన సంఘాన్ని

అలక్ష్యంచేయడం తప్పులన్నిటిలో అతి గొప్ప తప్పైయుంటుంది. ప్రభువు సంఘాన్ని కనుగొని అందులో ప్రవేశించక పోయినట్లయితే కోటీశ్వరుడు కూడా దిక్కుమాలిన వాని పోలియుంటాడు. సంఘానికి వెలుపలనున్న అతి గొప్ప వ్యక్తి, మనుష్యులందరిలో అల్పుడైయుంటాడు.

అపార్థం చేసికోని సంఘము యొక్క విలువకు ఉన్న వెలుగులో, "సంఘ ప్రవేశం ఎలా జరుగుతుంది?" అని నిష్కపటంగా అడిగేలా తార్కిక జ్ఞానము ఆజ్ఞాపూర్వకంగా తెలుపుతుంది. ఒకవేళ యింతకంటే గొప్ప ప్రశ్న ఆలోచింపబడక పోవచ్చు. ఈ ప్రశ్నకు క్రొత్త నిబంధన జవాబును కనుగొనడానికి మనం శ్రద్ధ చూపుదాం.

## జవాబు ప్రకటింపబడింది

భూమిమీద తన పరిచర్య ముగించి పరలోకానికి తిరిగి వెళ్లిన తరువాత తన శిష్యులు ఏమి జరిగించాలని క్రీస్తు ప్రభువు కోరుకున్నాడో అది నిశ్చయం. క్రొత్త నిబంధనలో ఆయన వారికి యిచ్చిన ఉత్తరువు యొక్క వివరాలు మూడు చోట్ల యివ్వబడ్డాయి (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16; లూకా 24:46, 47). ఈ రికార్డులయొక్క ప్రాముఖ్యత మితిమించి అంచనా వేయబడదు. క్రైస్తవ యుగ మంతటికి సంబంధించిన నడిపింపు క్రీస్తు తన శిష్యులకు యిచ్చాడు.

క్రీస్తు, మొదట లోకవ్యాప్తమైన ఆనతిని తన శిష్యులకు యిస్తూ యిలా అన్నాడు, "మీరు సర్వలోకమునకు వెళ్లి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" (మార్కు 16:15). రెండవది, సువార్త ప్రకటించబడుచుండగా, ఏ షరత్తులమీద రక్షణ ప్రసాదించబడు తుందో ఆయన నిర్దిష్టంగా చెప్పాడు. తన శిష్యులు ఏమి చేయాలో చెప్పాడు – "వెళ్లి," ఏమి చెప్పాలో ఆయన వారికి తెలిపాడు – "సువార్తను ప్రకటించుడి." "వెళ్లి" మరియు "సువార్త" అనే పదాల్లో వారి భవిష్యత్ పనిని ఆయన సంక్షిప్తం చేశాడు.

ఒకసారి, మార్కు ప్రకారం, క్రీస్తు తన ఉత్తరువునిచ్చి, "విశ్వాసము" అనే షరత్తును నొక్కి చెప్పాడు. ఆయన యిట్లన్నాడు, "మరియు –మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16). ఉత్తరువు యొక్క రికార్డులో బాప్తిస్మము ఒక షరత్తు అయినట్టు స్పష్టంగా ప్రస్తావించబడింది, కాని ప్రధానంగా నొక్కి పలికింది విశ్వాసమైయున్నట్టు కన్పిస్తుంది.

లూకా ప్రకారమైతే, మరో పర్యాయము క్రీస్తు తన ఉత్తరువును జారీచేస్తూ,

మారుమనస్సును నొక్కి చెప్పాడు. "-క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును[1] పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది" (లూకా 24:46, 47) అని ఆయన సూచించాడు. పాపమునుండి మరలి దేవునివైపుకు తిరుగుట మారుమనస్సైయుంది. క్రైస్తవ యుగంలో సువార్త ప్రకటన యొక్క ముఖ్య ఉద్దేశమై ఉంటుంది.

గలిలయ కొండపై క్రీస్తు తన ఉత్తరువు యిస్తూ, బాప్తిస్మాన్ని నొక్కి చెప్పినట్టు మత్తయి చిత్రించాడు. "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని" ఆయన వారితో చెప్పాడు (మత్తయి 28:18-20).

అప్పుడు, వాస్తవంగా, రక్షణ విస్తరింపచేయబడే మూడు షరత్తులు ఏవంటే - విశ్వాసము, మారుమనస్సు, బాప్తిస్మము అనేవి, వీటిలో ప్రతి ఒక్కటి మన రక్షకునిచేత వేరు వేరుగా చెప్పబడినవై, గొప్ప ఆజ్ఞ (Great Commission) యొక్క మూడు లేఖన భాగాలలో నొక్కి వక్కాణించబడ్డాయి.

## జవాబు విస్తరించి చెప్పబడింది

రక్షణయొక్క షరత్తులను అపార్థం చేసికోకుండా ఉండేలా అవి క్రొత్త నిబంధనలో యివ్వబడడం మాత్రమేగాక, అపొస్తలుల కార్యాలలో అవి స్పష్టంగా ఉదహరింపబడినవి కూడా.

ఉదాహరణకు, సంఘ స్థాపన యొక్క ఆనందభరితమగు కథతో పుస్తకం ఆరంభమౌతుంది అపొ. 2లో పేతురు యొక్క ప్రసంగంచేత ఒప్పింపబడిన జనుల సమూహము, "మేమేమి చేతుము?" అనే ప్రశ్నతో కేకలు వేశారు. ప్రభువైన యేసు నందలి వారి విశ్వాసమే ఆ కేకను ప్రేరేపించింది. మారుమనస్సు పొంది పాపక్షమాపణ కొరకు బాప్తిస్మం పొందాలని పేతురు వారికి ఆజ్ఞాపించాడు (అపొ. 2:38). ఆ దినాన మూడువేలమంది బాప్తిస్మం పొందారు (అపొ. 2:41). అలాగుననే, అపొ. 2:47బి యిలా అంటుంది, "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో

చేర్చుచుండెను." వారు చేర్చబడిన జనమును తరువాత "సంఘము" అని సూచింపబడింది (అపొ. 5:11). మన ప్రభువు తన కడపటి ఆజ్ఞలో, విశ్వాసము (నమ్మిక), మారుమనస్సు, బాప్తిస్మము అనే షరత్తులమీద రక్షణ ప్రకటింపబడవలసిందిగా జారీ చేశాడు. పెంతెకొస్తు దినాన సంఘంలో ప్రవేశించిన జనులు ఈ మూడు షరత్తులతో సమ్మతించారు.

మరొక ఉదాహరణ అపొ. 8లో కన్పిస్తుంది. అపొ. 8 తరువాత భాగంలో, యింకా సువార్తను ప్రకటించదానికిగాను దక్షిణ దిశగా వెళ్లుమని ఫిలిప్పు దేవదూతచేత చెప్పబడ్డాడు (అపొ. 8:26). మార్గంలో ఒకానొకచోట, తన రథములో ప్రయాణం చేస్తూ వెళ్లుతున్న ఐతియొపీయుడైన నపుంసకుని ఫిలిప్పు చూచాడు (అపొ. 8:27, 28). అతడు బహుగా మత భక్తి కలిగినవాడు, కాని అతడు యింకను క్రైస్తవుడు కాలేదు. దగ్గరకు వెళ్లి కలిసికోవలసిందిగా పరిశుద్ధాత్మ ఫిలిప్పును ఆదేశించాడు (అపొ. 8:29). అతనియొద్దకు పరుగున వెళ్లి, యెషయా గ్రంథాన్ని ఆ ఐతియొపీయుడు చదువు తున్నట్టును దానిని అతడు గ్రహింపకున్నట్టును ఫిలిప్పు కనుగొన్నాడు (అపొ. 8:31). ఐతియొపీయుడు ఏ లేఖన భాగాన్ని చదువుతున్నాడో దానితో ఆరంభించి, క్రీస్తును గూర్చిన సందేశాన్ని ఫిలిప్పు అతనికి వివరించాడు (అపొ. 8:35). క్రీస్తు ఈ లోకానికి రావడం, మన పాపములకొరకు ఆయన మరణించడం వగైరా సంగతులన్నిటిని అతడు ఆ ఐతియొపీయునికి వివరించాడనడంలో సందేహమేమీలేదు.

అలా క్రీస్తు ప్రభువును గూర్చి వారు మాట్లాడుకొంటూ సాగిపోతుండగా, వారొక నీటిమడుగు యొద్దకు వచ్చారు. "నేను బాప్తిస్మము పొందవచ్చా?" అని ఫిలిప్పునడిగాడు. ఆ ఐతియొపీయుడు విశ్వసించినందున, బాప్తిస్మంపొందడం అతనికి తగును.[2] వారు రథాన్ని నిలిపి నీళ్లలోనికి దిగారు, ఫిలిప్పు ఆ ఐతియొపీయునికి ముంచడం యిచ్చాడు (అపొ. 8:38). బాప్తిస్మం పొందిన తరువాత, ఐతియొపీయుడు సంతోషించుచుతూ తన మార్గాన వెళ్లాడు.

మరోసారి, తన కడపటి ఆజ్ఞలో, రక్షణకొరకైన ప్రభువు నియమించిన షరత్తులు అనుసరించబడ్డాయి. ఫిలిప్పుచే జరిగింపబడిన సువార్త ప్రకటనకు ఫలితంగా, క్రీస్తునందలి విశ్వాసము వాస్తవంగా రూపొందింది. (అపొ. 8:35, 36). దేవుని చిత్తాన్ని నిష్కపటంగా జరిగించడానికి ప్రయత్నిస్తున్న ఒక మత సంబంధమైన మనిషి ఈ ఐతియొపీయుడు. క్రీస్తును గూర్చి ఫిలిప్పు తనకు అందించిన సందేశాన్ని అంగీక రించడంనుండే అతని మారుమనస్సు విదితమౌతుంది లేక తేటబడుతుంది. అపొస్తలుల కార్యగ్రంథంలో, మరి ఏ యితర సంఘటన కంటెను బాప్తిస్మమనేది ఎక్కువ స్పష్టంగా

చేయబడింది. ఫిలిప్పు, ఆ ఐతియోపీయుడు – యిద్దరు నీళ్లలోనికి దిగిరి, మరియు ఫిలిప్పు అతనికి ముంచడం యిచ్చాడు (అపొస్తలుల కార్యములలో మార్పు పొందినవారి ఉదాహరణలు అనే పటాన్ని –189వ పేజీలో చూడు).

నీవు ఒక రాజ్యంలో ఉంటున్నట్టున్ను, ఆ రాజ్యపు రాజును వ్యక్తిగతమైన స్నేహితునిగా నీవు ఎరిగియున్నట్టున్ను ఊహించు. ఒక రోజున, రాజుతో సంభాషిస్తూ ఉండగా, నీవు తరువాత వచ్చి ఆయనను కలిసికొంటే, నీ పన్నులన్నిటిని క్షమిస్తానని ఆయన నీతో చెప్పాడు. నీవు ఈ వార్తను విని ఆనందించి, ఒక నెలలోగా తిరిగి ఆయనను చూడాలని తీర్మానించుకున్నావు. ఆ మీదట, నీవు రాజును తిరిగి చూడ వచ్చావు. నీ పన్నులన్నీ క్షమించబడతాయనే నిరీక్షణతో ఉన్నావు. రాజనగరు వద్దకు నీవు రాగానే, రాజు వేరొక దేశానికి పనిమీద వెళ్లినట్టు నీకు చెప్పబడింది. నేను తిరిగి రాజును చూడవస్తే నా పన్నులన్నీ రద్దుచేయబడతాయని ఆయన నాతో అన్నట్టు, నీవు రాజ ద్వారపాలకునితో చెప్పావు. "రాజు నీ కొరకు ప్రత్యేకమైన ఏర్పాటు చేశాడని" ఆ ద్వారపాలకుడు అంటూ, పన్నిద్దరు పాలకులు కూర్చున్న ఒక గదిలోనికి నిన్ను నడిపించాడు. నీవు నీ కథను వారికి విన్నవించుకున్నావు. అందుకు వారు, "రాజు యిక్కడ ఉన్నప్పుడు, కేవలం తన మాటచేత పన్నులను రద్దుచేయగల అధికారం ఆయనకున్నది వాస్తవమే, అయితే యిప్పుడు రాజు దేశాంతరం వెళ్లిపోయాడు. పన్నులు రద్దు కావడానికి ప్రత్యేకమైన షరత్తులను ఆయన నియమించి వెళ్లాడు. ఈ షరత్తుల ప్రకారమే నీవు ఉండాలి. మొదట నీవు నీ యింటికి తిరిగి వెళ్లాలి; రెండవది, నీ కథను చెప్తూతూ నీవు మాకొక ఉత్తరం వ్రాయాలి; మూడు, మీ కుటుంబ సభ్యులందరి పేర్లు ఉదాహరించు నలుగురు, ముగ్గురు సాక్షుల యెదుట నీవు ఆ ఉత్తరంలో సంతకం చేయాలి. ఈ షరత్తులన్నిటిని జరిగించినప్పుడు నీ పన్నులు రద్దు చేయబడతాయి" అని వారు చెప్పారు.

ఈ కథను ప్రభువు నిజంగా జరిగించినదానితో పోల్చి చూడు. ఆయన యిక్కడ ఉన్నప్పుడు, కేవలం ఒక్క మాటతోనే ఆయన పాపాలను క్షమించేవాడు. ఉదాహరణకు, ఆయన సిలువపై దొంగను క్షమించాడు (లూకా. 23:43). ఏదియెలాగున్నా, ఈ లోకాన్ని విడిచి, పరలోకానికి వెళ్లడానికి ప్రభువు సిద్ధమైనప్పుడు, క్రైస్తవ యుగములో రక్షణ అనుగ్రహింపబడే షరత్తులను ఆయన ఆదేశించాడు. దానితోపాటు, ఈ యుగాంతంవరకు తన ఆజ్ఞ అమలులో ఉంటుందని ఆయన సూచించాడు (మత్తయి 28:20). ఇప్పుడు రాజు వెళ్లియున్నందున, క్షమాపణకొరకైన ఆయన షరత్తులు అమలులో ఉన్నాయి.

## జవాబు వర్తింపజేయబడింది

సంఘ ప్రవేశము కొరకైన షరత్తులు మనలో ప్రతివానికి వర్తిస్తాయి. క్రీస్తు యొక్క చివరి ఉత్తరువు మార్చబడలేదు. అది యివ్వబడినప్పుడు ఎలా ఉందో నేడునూ అలాగే ఉంది. పేతురుచే తొలి సందేశం ప్రసంగించబడినప్పుడు విన్నవారికి ఎలాగో రక్షణ కొరకైన షరత్తులు నేటికిని అలాగే మిగిలిపోయాయి. సంఘంలోనికి ప్రవేశించే షరత్తులను క్రీస్తే విధించాడు, దానితో వాస్తవంగా చేర్చేవాడుకూడా ఆయనే. ఆయన చివరి యిష్టము, వీలునామా అయ్యున్నదానిని మానవ వాదనలో, బోధలో మార్చలేవు. రాజు వెళ్లిపోయాడు, క్రైస్తవ యుగం కొరకు ఆయన నియమించిన విధులు అనుసరింపబడవలసిందే.

తన సంఘములోనికి ప్రవేశమిచ్చే ఆయన కట్టడలు లేక షరత్తుల విషయంలో నీవు ఎక్కడ నిలిచియున్నావు? విశ్వాసమునకు మూలమైనది దేవుని వాక్యమే (రోమా 10:17). మానవ జ్ఞానమో, విద్యయో లేక సాధనలో విశ్వాసాన్ని పుట్టించలేవు. నీవు దేవునియందు నమ్మికయుంచుతున్నావా? క్రీస్తు ఆయన కుమారుడని లోక రక్షకుడని నీవు నమ్ముతున్నావా?

నీవు నీ పాపముల విషయమై మారుమనస్సు పొందావా? (అపో. 17:30, 31). పాపమును విడిచి, జీవముగల దేవుని యొద్దకు తిరిగావా? దాని భావమేమై యున్నా, అది నిన్ను ఎక్కడికి నడిపించినా, దేవుని చిత్తాన్ని జరిగించడానికి నీ హృదయాన్ని సమర్పించుకున్నావా?

యేసు దేవుని కుమారుడనే, ప్రభువనే నీ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నావా (రోమా 10:10)? యేసు నీ ప్రభువని, రక్షకుడని నీ నోటితో ఒప్పుకున్నావా?

నీవు బాప్తిస్మం పొందావా? గొప్ప ఆజ్ఞ (Great Commission) యొక్క బాప్తిస్మమంటే– క్రీస్తులోనికి (రోమా 6:3; గలతీ. 3:27) ముంచడం పొందడం (రోమా 6:4), పాపక్షమాపణ కొరకు (అపో. 2:38; 22:16), మరియు అది తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి (మత్తయి 28:19, 20) క్రొత్త నిబంధన మాదిరి చొప్పున నీవు బాప్తిస్మం పొందావా?

తన చివరి ఉత్తరువులో క్రీస్తు నియమించిన షరత్తులకు నేడు ఒకడు లోబడినవాడై ఉన్నట్టయితే, నమ్మదగిన మన రక్షకుడైన ప్రభువు వానిని తన సంఘము లేక రాజ్యములో చేర్చునని విశ్వసించడం సమంజసం కాదా? ప్రభువు యొక్క షరత్తులను మాటలతో ఎవడు వివరించి పడవేయలేడు. వాటిని చెరపడానికిగాని, మార్పుచేర్పులు

చేయడానికిగాని ఎవనికిని అవకాశమియ్య కూడదు. క్రీస్తు చిత్తానికి నిజమైన సమర్పణ విధేయతను తప్ప దేనిని ఒప్పదు.

## ముగింపు

నీవు క్రొత్త నిబంధన సంఘములో ప్రవేశించావా? (లేక) నీవు ఈ దినమైనా ప్రవేశింపగోరతావా?

ప్రవేశమునకై ప్రభువు యొక్క విధులతో నిష్కపటంగా సమ్మతించి చేయగోరు ఎవడైనా క్రొత్త నిబంధనలో కన్పించే సంఘంలో ప్రవేశింపవచ్చుననే సువార్త మనకు నిజముగా మహా గొప్పది, మహా ఘనమైనదియునైయుంది. సకల జనములు, దేశములవారు, సకల ప్రజలు ఆయన రాజ్యములోనికి ప్రవేశింపగలరు, వారందరు క్రీస్తునందు ఏకమైయుండగలరు (ఎఫెసీ. 2:14).

పునాది స్థిరమైనదైయున్నట్టు జాగ్రత్తపడుతూ, ఆదినుండే మనం ఆరంభించాలని జ్ఞానం డిమాండ్ చేస్తుంది. రక్షణ కొరకైన ప్రభువు యొక్క షరత్తులకు నీవు లోబడకయున్నట్లయితే, వెంటనే సంపూర్ణంగా ఆ షరత్తులను నెరవేర్చు. ఆయన రాజ్యములో ప్రవేశించి, నేటినుండి ఆయన రాజ్యములో మాత్రమే పౌరుడవైయుండి జీవితాన్ని కొనసాగించు.

క్రీస్తు సంఘంలో నీవు ప్రవేశింపకుంటే, నిజంగా అది నీకు విలువైనది కాదు.

## పరిశీలనకైన ప్రశ్నలు

(*జవాబులు – 257వ పేజీలో*)

1. సాటిలేని ప్రభువు సంఘము యొక్క విలువను వర్ణించుము.
2. గొప్ప ఆజ్ఞ (Great Commission) యొక్క షరత్తులు నేటి క్రైస్తవులపై బంధింపబడియున్నవా?
3. సిలువమీద దొంగ రక్షింపబడినట్టు నేడు నీవు ఎందుకు రక్షింపబడలేవు?
4. నేడు ఒకడు ఎట్లు సంఘ సభ్యుడు కాగలడు?
5. రక్షింపబడిన వారిని నరులు సంఘములో చేర్చగలరా?
6. క్రైస్తవుడవ్వడానికి అపొస్తలుల కార్యాల్లో చెప్పబడినట్టు ఒకడు చేసినట్లయితే, అపొస్తలుల కార్యాల్లో విధేయులైనవారికి దేవుడు చేసినట్టు వానికి చేయడని

నమ్మడానికి కారణమేమైనా ఉందా?

7. క్రీస్తు సంఘంలో తాను ఉన్నట్టు ఒకడు ఎలా నిశ్చయం చేసికోగలడు?
8. రక్షింపబడడానికి నియమించబడిన ప్రభువు యొక్క ఆజ్ఞలు చెరుపబడినప్పుడు, గొప్ప కీడేదైనా జరిగిందా?

## పద సహాయకారి

**యేసు యొక్క చివరి చిత్తము, నిబంధన –** క్రొత్త నిబంధన (హెబ్రీ. 9:15–17).

**వింతైన –** వేరైన; ప్రత్యేకింపబడిన, 1 పేతురు 2:9లో ఇది క్రైస్తవులను గూర్చి చెప్పబడింది, "అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధమైన జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు."

[1]కొన్ని చేతి ప్రతులలో "మరియు" అనేదానికి బదులు "కొరకు" అని వుంది. [2]అపొ. 8:37వ వచనం అపొస్తలుల కార్యాల యొక్క అనేక చేతి ప్రతులలో కన్పించదు. అందునుబట్టి క్రొత్త నిబంధన ఆది మూలంలో ఈ వచన భాగం కాదనే తీర్మానానికి నడిపించింది. అది అలా అనుకున్నా, ఈ వచనంలో ఫిలిప్పుచే చేయబడిన నడిపించే ప్రతిపాదన ఈ సందర్భంలో సహజంగా ఆలోచింపవలసిన విషయంగా ఉంటుంది. క్రీస్తును గూర్చిగాని, లేదా ప్రవక్త ఎవరిగూర్చి వ్రాసిన విషయాన్నిగాని ఐతియొపీయ నపుంసకునికి తెలియదు. అప్పుడు, క్రీస్తును గూర్చి చేసిన ఒకే సంభాషణలో, ఆ నపుంసకుడు బాప్తిస్మం పొందగోరాడు. అందునుబట్టి, "నీవు పూర్ణహృదయముతో విశ్వసించినయెడల పొందవచ్చునని"న ప్రతిపాదన బహు సమంజసమైనది మరియు బాప్తిస్మం కొరకైన సిద్ధపాటులో దానికి స్థానం లేకుండ పోలేదు. యేసు దేవుని కుమారుడనే ఒప్పుకోలు, విశ్వాసాన్ని స్థిరపరచేదిగాను, నమ్మాలి అనే గొప్ప ఆజ్ఞ (Great Commission)నుండి ఎదిగినదైయుంది.

| అపొస్తలుల కార్యములలో మార్పు పొందినవారి ఉదాహరణలు | | | | | |
|---|---|---|---|---|---|
| **వినిరి** | **విశ్వసించిరి** | **మారుమనస్సుపొందిరి** | **ఒప్పుకొనిరి** | **బాప్తిస్మముపొందిరి** | **రక్షింపబడిరి** |
| యూదులు<br>అపొ. 2 | “వారు హృదయమందు నొచ్చుకొని” (37 వ.) | “మారుమనస్సు పొంది” (38 వ.) | | “బాప్తిస్మము పొందుడి” (38 వ.); “బాప్తిస్మము పొందిరి” (41 వ.) | “పాపక్షమాపణ నిమిత్తము” (38 వ.) |
| సమరయులు<br>అపొ. 8 | “వారు విశ్వసించినప్పుడు” (12 వ.) | | | “వారు బాప్తిస్మము పొందిరి” (12 వ.) | |
| ఐతియొపీయుడు<br>అపొ. 8 | “నీవు విశ్వసించినట్లయితే” (37 వ.) | | “యేసు దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను” (37 వ.) | “బాప్తిస్మము పొందెను” (36 వ.); “అతడు వానికి బాప్తిస్మమిచ్చెను” (38 వ.) | “సంతోషించుచు తన త్రోవను వెళ్లెను” (39 వ.) |
| సౌలు<br>అపొ. 9; 22; 26 | | “ఉపవాసముండి ప్రార్థించు చుండెను” (9:9, 11) | “ప్రభువా” (9:5) | “బాప్తిస్మము పొందెను” (19:18); “బాప్తిస్మము పొందుము” (22:16) | “నీ పాపములు కడిగివేసి కొనుము” (22:16) |
| కొర్నేలి<br>అపొ. 10, 11 | “ఆయనయందు విశ్వాసముంచువాడు” (10:43) | “జీవార్థమైన మారుమనస్సు” (11:18) | | “బాప్తిస్మము పొందకుండ ఆటంకం” (అపొ. 10:47); “బాప్తిస్మము పొంద ఆజ్ఞాపించెను” (10:48) | “పాపముల క్షమాపణ” (10:43) |
| లూదియ<br>అపొ. 16 | | | | “బాప్తిస్మము పొందెను” (15 వ.) | |
| చెరసాలనాయకుడు<br>అపొ. 16 | “ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము” (31 వ.); “విశ్వాసముంచి” (34 వ.) | “వారి గాయములు కడిగి” (33 వ.) | | “బాప్తిస్మము పొందిరి” (33 వ.) | “నీవు రక్షింపబడుదువు” (31 వ.); “ఆనందించెను” (34 వ.) |
| కొరింథీయులు<br>అపొ. 18 | “విశ్వాసముంచెను” (8 వ.) | | | “బాప్తిస్మము పొందిరి” (8 వ.) | |